# ఉత్తర అమెరికా

1. విస్తీర్ణం దృష్ట్యా ఉత్తర అమెరికా ఖండం స్థానం?
జ. 3వ

2. ఉత్తర అమెరికా తూర్పు సరిహద్దు?
జ. అట్లాంటిక్ మహాసముద్రం

3. ఉత్తర అమెరికా పశ్చిమ సరిహద్దు?
జ. పసిఫిక్ మహాసముద్రం

4. ఉత్తర అమెరికా ఖండం ఉనికి?
జ. 7° - 83° ఉత్తర అక్షాంశాలు, 20° - 120° పశ్చిమ రేఖాంశాలు

5. ఆర్కిటిక్ వలయం ఉత్తర అమెరికా ఏ భాగం మీదుగా వెళుతుంది?
జ. ఉత్తర భాగం

6. ఉత్తర అమెరికాకు దక్షిణంగా వెళుతున్న ప్రధాన అక్షాంశం?
జ. కర్కటరేఖ

7. ఆసియా ఖండం ఈశాన్యపు అంచు ఉత్తర అమెరికా ఏ భాగానికి దగ్గరగా ఉంటుంది?
జ. వాయువ్యం (96 కి.మీ.)

8. ఆసియా ఖండాన్ని, ఉత్తర అమెరికాను వేరు చేసేది?
జ. బేరింగ్ జలసంధి

9. అమెరికా ఖండాలకు ఆ పేరు ఎలా వచ్చింది?
జ. అమెరిగో వెస్పుసి అనే ఇటలీ దేశపు అన్వేషకుడి పేరు మీదుగా

10. ఉత్తర అమెరికా ఖండం భారతదేశ పరిమాణానికి ఎన్ని రెట్లు ఉంటుంది?
జ. 8 రెట్లు

11. ఉత్తర అమెరికా ఖండం పర్వతమయమైన పశ్చిమ భాగాన్ని ఏమంటారు?
జ. పశ్చిమ కార్డిలిరాస్

12. ఉత్తర అమెరికాలోని ఎత్తైన శిఖరం?
జ. మెకెన్‌లీ

13. మెకెన్‌లీ శిఖరం ఎక్కడ ఉంది?

జ. అలస్కా

14. పశ్చిమ కార్డిలిరాస్‌లోని ముఖ్యమైన పర్వతశ్రేణి?

జ. రాకీ పర్వతాలు

15. సహజ సౌందర్యానికి ప్రపంచ ప్రసిద్ధి చెందిన అగాధ దరి?

జ. ది గ్రాండ్ కానియన్ ఆఫ్ కొలరాడో

16. ఉత్తర అమెరికాలోని తూర్పు మెట్ట భూములు ఎక్కడి నుంచి ఎక్కడి వరకు విస్తరించాయి? ముఖ్యమైన పర్వతాలు?

జ. లేబ్రడార్ నుంచి న్యూఫౌండ్‌లాండ్ వరకు ఆపలేషియన్ పర్వతాలు

17. ఉత్తర అమెరికాలోని విశాలమైన మధ్యమైదానాలు ఎక్కడ ఉన్నాయి?

జ. పశ్చిమ కార్డిలిరాస్, తూర్పు మెట్ట భూములకు మధ్య

18. విశాల మధ్యమైదానాల్లో ప్రవహిస్తున్న నది?

జ. మిస్సిసిపి

19. విశాల మధ్యమైదానాల్లోని ముఖ్య సరస్సులు?

జ. సుపీరియర్, మిచిగాన్, హురాన్, ఇరీ, ఒన్‌టారియో

20. ప్రపంచంలోని అతిపెద్ద మంచినీటి సరస్సు?

జ. సుపీరియర్

21. ప్రపంచ ప్రసిద్ధి చెందిన నయాగరా జలపాతం ఏ సరస్సుల మధ్య ఉంది?

జ. ఇరీ, ఒన్‌టారియో

22. ఉత్తర అమెరికా పశ్చిమ తీరంలోని 30°- 40° ఉత్తర అక్షాంశాల మధ్య ఏ రకమైన శీతోష్ణస్థితి ఉంటుంది?

జ. మధ్యధరా శీతోష్ణస్థితి

23. ఉత్తర అమెరికాలో టండ్రాలకు దక్షిణాన ఉన్న అడవులు?

జ. శృంగాకారపు అడవులు

24. శృంగాకారపు అరణ్యాలకు దక్షిణాన ఉన్న అరణ్యాలు?

జ. మిశ్రమారణ్య మేఖల

25. ఉత్తర అమెరికా ఖండం జనసాంద్రత?
జ. 15

26. అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని ఏ భాగంలో జనాభా ఎక్కువ?
జ. తూర్పు భాగం

27. అమెరికాకు వలస వచ్చిన యూరప్ దేశస్థులకు మొదటి స్థావరం?
జ. తూర్పు తీరం

28. ప్రపంచంలోని జొన్న ఉత్పత్తిలో సగం పైగా ఎక్కడ పండుతుంది?
జ. ఉత్తర అమెరికా

29. ఏ దేశంలో పండిన జొన్నను ఎక్కువగా పందుల, పశువుల మేతగా ఉపయోగిస్తారు?
జ. అమెరికా సంయుక్త రాష్ట్రాలు

30. ప్రపంచ గోధుమ పంటలో ఎన్నవ వంతు ఉత్తర అమెరికాలో ఉత్పత్తి అవుతుంది?
జ. 1/5వ వంతు

31. ఉత్తర అమెరికాలో పత్తి పంట ఎక్కువగా పండిస్తున్న ప్రాంతం?
జ. మిస్సిసిపి హరివాణం

32. ఉత్తర అమెరికాలో ప్రధాన పొగాకు ఉత్పత్తి కేంద్రం?
జ. అమెరికా సంయుక్త రాష్ట్రాలు

33. ఉత్తర అమెరికా ఖండంలో ప్రధాన ఖనిజ ఉత్పత్తి కేంద్రాలు?
జ. కెనడా షీల్డు, రాకీ పర్వతాలు, అప్పలేషియన్ ప్రాంతం, మధ్యమైదానాలు

34. ప్రపంచంలో యశదం ఉత్పత్తిలో ఉత్తర అమెరికా ఉత్పత్తి చేస్తున్న భాగం?
జ. 1/3వ వంతు

35. ప్రపంచ నికెల్ ఉత్పత్తిలో ఉత్తర అమెరికాలో ఉత్పత్తి అవుతున్న భాగం?
జ. 3/4వ వంతు

36. వార్తా పత్రికలకు ఉపయోగించే కాగితం (న్యూస్‌ప్రింట్) ఉత్పత్తికి ప్రసిద్ధి చెందిన దేశం?
జ. కెనడా

37. ప్రపంచంలో పారిశ్రామికంగా ఎక్కువ అభివృద్ధి చెందిన ఖండం?
జ. ఉత్తర అమెరికా

38. అట్లాంటిక్, పసిఫిక్ మహాసముద్రాలను కలిపేది?

జ. పెనామా కాలువ

39. ప్రపంచంలో అత్యంత రద్దీ ఉన్న విమానాశ్రయం?

జ. న్యూయార్క్‌లోని కెనడీ విమానాశ్రయం

40. శీతాకాలంలో విమానాలు దిగడానికి చక్రాలకు బదులు మంచుపై జారే బల్లలను ఏ దేశంలో ఉపయోగిస్తారు?

జ. కెనడా ఉత్తర భాగం

41. ఉత్తర అమెరికా ఖండంలో విదేశ వ్యాపారం అధికంగా ఉన్న దేశం?

జ. కెనడా

42. మెక్సికో ప్రధాన సంపదలైన మేలిరకపు ఖనిజాలు, కూరగాయలు ఏ దేశాలకు ఎగుమతి చేస్తుంది?

జ. అమెరికా సంయుక్త రాష్ట్రాలు, కెనడా

SAKSHI